# మగవారిని ఆడిస్తున్న మగువలకు గుణపాఠాలు నేర్పేదెవరు?

"జయా! మీకు ట్రాన్స్‌ఫర్ అయి వెళ్ళిపోతున్నారంటే నాకెంతో బాధగా వుంది. ఇన్నిరోజులు మనం సొంత అక్కా, చెల్లెళ్ళలాగ వున్నాం" చాలా బాధపడుతూ అంది సావిత్రి.

"నాక్కూడా అలాగేవుంది సావిత్రీ. దాదాపు ఆరేళ్ళగా మనం కల్సి వున్నాం. నా కొచ్చిన ఎన్నో కష్టాల్లో నన్ను ఆదుకున్నావు. నిజం చెప్పాలంటే మనం ఇంటివాళ్ళూ, అద్దెకున్నవాళ్ళూ అంటే ఎవరూ నమ్మరు" అంది జయ.

"నువ్వు ఆ మాటంటేనే నాకు భయమేస్తోంది. మీరు వెళ్ళిపోయాక మాకెటువంటి వాళ్లు అద్దెకొస్తారో తెలియదు. ఈ కాలంలో అద్దెకివ్వడం ఒక ప్రాబ్లమ్. అద్దె వసూలు చేసుకోవడం ఇంకొక ప్రాబ్లమ్. అయితే ఆ టెనెంట్స్‌ను భరించడం, ఇష్టం లేకపోతే ఖాళీ చేయించడము అన్నిటికన్నా పెద్ద ప్రాబ్లమ్" అన్నది సావిత్రి.

"మరేం లేదు. నువ్వేమీఅనుకోకపోతే, మా చెల్లెలు వాళ్ళకి మీ ఇల్లుఅద్దెకివ్వొచ్చు. వాళు మంచి ఇంటికోసం వెతుకుతున్నారు. ఆయనకు పెద్ద వుద్యోగమే. నెల నెలా మీ అద్దె తప్పక ఇస్తారు. ఇల్లు చక్కగా పెట్టుకుంటారు. మా చెల్లెలు సోషల్‌కి లేడీ. కొంచెం హై స్టైల్‌లో వుంటుంది. దానికి అంతా పెద్ద పెద్ద వాళ్ళతోనే స్నేహం. అందరూ వస్తూ పోతూ వుంటారు కాబట్టి, మీ ఇల్లు నీట్‌గా వుంచుతుంది. ఈ విషయం దానితో మాట్లాడుతాను" అని జయ పైకెళ్ళిపోయింది.

* * *

సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో జయ చెల్లెలు కామిని. భర్త సురేష్, ఒక పాప, బాబులతో వచ్చి సావిత్రి ఇంటిమేడ మీద అద్దెకు దిగారు.

సావిత్రికి కామినితో ముఖ పరిచయం వుంది. సామాన్లన్నీ దింపి, సర్దుకుని, అలసిపోయివుంటారని వేడివేడి పకోడీలు, కాఫీ తీసుకెళ్ళింది సావిత్రి పైకి. కామిని ఎంతో సంతోషించింది.

"మీరు మా అలసటను చక్కగా కనిపెట్టి, సమయానికి టిఫిన్ తెచ్చారే" అని అన్నీ అందుకుని, నలుగురూ తిన్నారు.

సాయంత్రం ఏడున్నర, ఎనిమిది గంటల ప్రాంతంలో కామిని క్రిందికి దిగివచ్చింది.

"ఏమండీ? ఏమనుకోకపోతే ప్రొద్దున పాలుతీసి వుంచుతారా మా కోసం. రెండు బాటిల్స్. రేపు మీ డిపోనుంచి మాకు పాలు తెచ్చే యేర్పాట్లు చేయిస్తాం" అనేసి, గబగబా పైకెళ్ళిపోయింది.

మర్నాడు సావిత్రి, పాలు కాచి, పైకి తీసికెళ్ళి ఇచ్చింది.

కామినీవాళ్ళకు సావిత్రివాళ్ళ డిపో నుంచి పాలువచ్చే ఏర్పాట్లు జరిగి వారం, పదిరోజులైనా, రోజూ సావిత్రే వాళ్ళకు పాలుతీసి వుంచుతోంది. పాలుతెచ్చేమనిషి అయిదుగంటలకే వచ్చి నిద్రాభంగం చేస్తుందని కామిని పైకి పంపవద్దని చెప్పింది. అందువల్ల రోజూ పాలు తీసి వుంచడం సావిత్రికి అలవాటైపోయింది.

"కామిని చాల సోషల్ లేడీ"అని జయ చెప్పిన మాట అక్షరాలా నిజం. ప్రొద్దున అటు మొగుడ్ని ఆఫీసుకు, పిల్లల్ని స్కూల్‌కు పంపి, ఇటు తను డ్రెస్ చేసు

## పాతరాతి పనిముట్టు

కొన్ని కాంతి సంవత్సరాలకి ఇవతల
వెలవెలా పోతూ ఒంటరి గ్రహంలా నేను
ఏ నక్షత్ర సముదాయంలో నిదురిస్తూ జారవిడిచావో
ఈ రంగుల స్వప్నాన్ని నా మీదకి
పికాసో కుంచెల కొసలనుంచి రాలిన రంగుల 'గెర్నికా'
నీ మనస్సు.

దాన్ని నిర్వచించలేక
మనో వైజ్ఞానిక గ్రంథాల లోయల్లో
నీకు కన్పిస్తాను తవ్వకాలు జరుపుతూ—
నీ స్వప్న సమూహాలు నన్ను ఆవరించినపుడు
'డాల్ఫిన్స్ నోస్'కి తల బాదుకుంటాను ఒక ఆనంద తరంగంలా—
గతం జ్ఞానవలయమై నిన్ను చుట్టుముట్టినపుడు
నీ గోరింటాకు దోసిలితో వసంతాల్ని ఒలికించు.
ఇప్పటికీ ఈ గుండె లోతుల్ని
నీ మనోదృక్కులతో తవ్వగలిగితే
ప్రేమ అనే ప్రపాళిక బయల్పడుతుంది
మొహంజొదారో, హరప్పాల్లో
దొరికిన ఒక పాతరాతి పనిముట్టులా—

—శ్రీభాష్యం రాంబాబు

# అవగాహన

రమా శ్రీరామ్



కుని బయటికి వెళ్ళిపోతుంది. తాళం చెవులు మాత్రం సావిత్రికిచ్చి "పిల్లలు స్కూల్‌నుంచి వచ్చాక ఇవ్వండి." అని గబగబా వెళ్ళిపోతుంది. పాపం! పిల్లలు స్కూల్‌నుంచి రాగానే, తాళాలు తీసుకుని, మరేం చేస్తారో సావిత్రే వూహించలేక పోయేది. "ఇంత సాయంత్రందాకా పిల్లలొచ్చినా చూసుకోకుండా ఏం చేస్తుంటుందో ఈవిడ బయట" అని ఆశ్చర్య పోయేది సావిత్రి.

ఒక రోజు అలవాటు ప్రకారం పిల్లలు స్కూల్‌నుంచి రాగానే తాళాలిచ్చింది సావిత్రి. వాళ్ళు తీసుకుని పైకి వెళ్లారు. కొంచెం సేపయ్యాక అకస్మాత్తుగా ఇద్దరు పిల్లలూ ఏడవడం విన్పించింది గట్టిగా. ఏమయిపోయిందోనని సావిత్రి గబగబా పైకెళ్ళి చూసింది. "ఆకలి, ఆకలి" అంటూ ఏడుస్తున్నారు పిల్లలిద్దరు. సావిత్రి వాళ్ళిద్దర్నీ క్రిందికి తీసుకొచ్చి తను భర్తకోసం చేసివుంచిన టిఫిన్ పెట్టి బోర్న్‌విటా కలిపి యిచ్చింది. ఆవురావురుమని తిన్నారిద్దరు.

"మరి, రోజూ స్కూల్‌నుంచి రాగానే ఏం తింటారు? మీ మమ్మీ టిఫిన్ చేయడం మర్చిపోయిందా ఈ వేళ." వుండబట్టలేక అడిగేసింది సావిత్రి. "రోజూ బిస్కెట్స్ వుంటాయి మేమొచ్చేటప్పటికి. నిన్న అన్నీ అయిపోయాయి. మమ్మీ, డాడీ ఇద్దరూ మర్చిపోయారు" అంది కామిని కూతురు.

"పాపం! పిల్లలొచ్చే సమయానికి ఇంట్లో వుంటే ఏదో ఒకటి చేసైనా పెట్టొచ్చుగదా! జయ మాత్రం పిల్లల్నెంత చక్కగా చూసుకునేది" అని సావిత్రి అనుకుంటుండగానే- అలసిపోయి వచ్చింది కామిని ఎక్కడ్నుంచో- చాల విసుగ్గా వుంది. పిల్లలు టిఫిను, కాఫీ క్రిందింట్లో తీసుకున్నారని తెలియగానే కోపంతో ఇద్దరికీ రెండంటించింది.

"ఏం చేశారు వాళ్లు? ఎందుకొ్కడతారు!" ఆవిడకు అడ్డం వస్తూ అంది సావిత్రి.

"వీళ్ళెప్పుడూ ఇంతేనండి. ఇంట్లో ఎన్నిచేసినా వాచిపోయి, ఇంకొకళ్ళ ఇంటి కెళ్ళి తింటుంటారు" అంది వాళ్ళమిద నిష్ఠూరాలు పలుకుతూ.

"పోనీలెండి. మీరేదో మీ హడావిడిలో బిస్కెట్లు వున్నాయో, లేవో చూసి వుండరు. పాపం! ప్రొద్దుట్నుంచి స్కూల్లో అలసిపోయి, ఇంటికొచ్చారేమో పిల్లలకు ఆకలేసినట్లుంది. ఇంత మాత్రానికే వాళ్ళ

# క్రీడా రంగంనుంచి రాజకీయ రంగానికి....

తెలుగువారిలో క్రీడారంగంలో కృషిచేసి రాజకీయరంగంలో ప్రవేశం గలవారు అరుదు. ఎందుకంటే క్రీడారంగానికి, రాజకీయాలకు అనుబంధం తక్కువ. కాని ఆంధ్ర క్రీడాంగ ప్రముఖులలో, యువ నాయకునిగా పేరొందిన కె. వి. ఆర్. ఎస్. బాలసుబ్బారావు ఈ కోవలోవారు. ఇటీవల మన రాష్ట్ర విధాన పరిషత్తు(కౌన్సిల్) అసెంబ్లీ సభ్యులచే కాంగ్రెసు(ఐ)అభ్యర్థిగా బాలసుబ్బారావు ఎన్నికయ్యారు. మనరాష్ట్ర కౌన్సిల్ సభ్యులలో పిన్నవాడు అనవచ్చు. వయసు 41 సంవత్సరాలు మాత్రమే.

బాలసుబ్బారావు ఏలూరు పట్టణ ప్రముఖ

## క్రీడాంగణం

రాజకీయ కుటుంబంలో 1939లో జన్మించారు

విద్యార్థి దశలోనే ఆటలలో ఆసక్తి చూపేవారు. మునిసిపల్ హైస్కూల్ విద్యార్థిగా బాస్కెట్‌బాల్ అంతర్ పాఠశాల పోటీలు జూనియర్ ఛాంపియన్‌షిప్‌లలో పాల్గొన్నారు. సర్ సి. ఆర్. రెడ్డి కాలేజీలో చదువుతూ, ఏలూరు బాస్కెట్‌బాల్ అసోసియేషన్ స్థాపించి తెలుగునాట అనేక పోటీలలో పాల్గొని యువ తరంలో బాస్కెట్‌బాల్‌పై ఉత్సాహం కలిగించారు.

కమ్ముల అప్పన్నగారి వ్యాయామశాలలో వ్యాయామంలో అనేకమందికి తర్ఫీదు యిచ్చారు. స్వయంగా పోటీలలో పాల్గొనడమేగాక భారతీయ మల్లయోధులను ఆహ్వానించి పోటీలు నిర్వహించారు. రాష్ట్రస్థాయి



బాస్కెట్‌బాల్ పోటీలు మూడుసార్లు ఏలూరులో జరుపుటయేగాక జట్టుకు శిక్షణ యిచ్చారు. ఆంధ్ర ఖో-ఖో సంఘ అధ్యక్షునిగా ఏలూరులో జాతీయ జూనియర్ ఖో-ఖో ఛాంపియన్‌షిప్ దిగ్విజయంగా నిర్వహించారు. జిల్లా క్రీడామండలి సభ్యులు కూడా. స్పోర్ట్స్ ఎక్విప్‌మెంటు, యోగాలలో డిప్లొమా పొంది అనేక యితర క్రీడలనుకూడా ప్రోత్సహించారు. ఆం. ప్ర. స్పోర్ట్స్ గిల్డ్, అఖిలభారత ఇండియన్ స్టైయిల్ కుస్తీ సమాఖ్య ఉపాధ్యక్షులుగా ఎన్నికయారు.

విద్యార్థి కాంగ్రెసు నాయకునిగా అనేక కార్యక్రమాలలో పాల్గొన్నారు. యువజన కాంగ్రెసు సారథిగా అనేక ప్రాంతములు పర్యటించారు. ప్రస్తుతం ప. గో. జిల్లా కాంగ్రెసు(ఐ) ప్రధాన కార్యదర్శి. జిల్లా రాజకీయ రంగంనుండి రాష్ట్ర రాజకీయ రంగంలో ప్రవేశించిన బాలసుబ్బారావు తెలుగునాట క్రీడాభివృద్ధికి కృషి చేయగలనని యువతరానికి హామీ యిస్తున్నారు.

—ముకరమ్

---

నలా...." అని సావిత్రి మాట ముగించక ముందే-

"ఒక్కరోజుకు ఏమీ తినకపోతే చచ్చిపోతారేంటి? పదండి పైకి" అని పిల్లల్ని గదమాయించింది కామిని.

పిల్లలు బిక్క మొహాలేసుకుని గబగబా మెట్లెక్కారు.

సావిత్రికి కామిని మీద ఏహ్యభావం కల్గసాగింది. సొంత అక్కా చెల్లెళ్ళయినా జయకు, కామినికీ ఎంత భేదం? జయకు పిల్లలంటే ఎంతప్రాణం. ప్రేమగా చూసుకునేది ఎప్పుడైనా కోపం వచ్చి, గట్టిగా మాట్లాడితేసరి, జయ మొగుడు జయను తిట్టేవాడు పిల్లల్ని ఏమనొద్దని

కామిని మొగుడు సురేష్‌కుకూడా పిల్లలంటే చాల యిష్టం. ప్రేమగానేచూసుకుంటాడు. ఆఫీసునుంచి రాగానే ఓపికతో పిల్లలచేత హోమ్ వర్కులు చేయించడం, వాళ్ళకు బట్టలు మార్చి, రెడీచేసి ఎక్కడికైనా తీసుకెళ్ళడం చేస్తుంటాడు.

కామిని తిరిగి తిరిగి వచ్చి వంటచేసేటప్పటికే అలసిపోతుంది. ఇక, పిల్లల్ని చూసుకోడానికి ఆవిడకు ఓపికెక్కడుంటుందో? అని అనుకుని నిట్టూర్చింది సావిత్రి.

అడపా, దడపా కామిని, సురేష్‌లు మాటా, మాటా అనుకోవడం క్రిందికి విన్పించేది. అది విని సావిత్రి భర్త రామారావు "చూడు! మొగుడ్ని ఎలా తిట్టాలో నేర్చుకో. మరీ ంత పతివ్రతలాగుంటే ఎలా చెప్పు?" అని హాస్యం పట్టించేవాడు.

"నేర్చుకుంటానండీ తప్పకుండా నేర్చుకుంటాను. 'ఆరు నెలలు సావాసం చేస్తే వారు వీరవుతారు' అన్నట్టు, ఆరేళ్ళగా జయ వున్నప్పుడు దాని దగ్గర క్రొత్త క్రొత్త వంటలు, అల్లికలు, కుట్లు అన్నీ నేర్చుకున్నాను. ఇక జయ చెల్లెలి దగ్గర మొగుణ్నెలా తిటాలో పిల్లల్నెలా కొట్టాలో నేర్చుకోవద్దూ మరి" అని తనూ తగిన సమాధానమిచ్చి, "ఎన్నైనా చెప్పండి ఈ అక్కా చెల్లెళ్ళకి అసలెక్కడా పోలికలేదు" అని జయగురించి ఆలోచిస్తూ వుండిపోయేది సావిత్రి.

*　　*　　*

ఫోన్ మ్రోగింది. సావిత్రి రిసీవర్ అందుకుంది. అవతల ఒకస్త్రీ గొంతు కామినీని పిల్చింది. సావిత్రి పైకివెళ్ళి కామినికి చెప్పి వచ్చింది.

అది ప్రొద్దున ఏడు గంటలసమయం. అప్పుడు మామూలుగా ఆడవాళ్ళకి ఊపిరాడనంత పని. కాని కామిని మాత్రం ఆఫోనులో కనీసం అరగంటైనా మాట్లాడి, మరో అరగంటలో తయారై వస్తానని ఫోను పెట్టేసింది.

"థాంక్సండి. మా ఫ్రెండొకమ్మాయి లండన్ వెళ్తోంది. ఫేర్ వెల్ పార్టీ అరెంజ్ చెయ్యాలి. అందుకని మా ఫ్రెండ్స్ అందరికీ ఇన్‌ఫాం చెయ్యమని మా క్లబ్ సెక్రటరీ ఫోన్ చేసింది. సారీ టు డిస్టర్బ్ యూ" అని గబగబా పైకెళ్ళిపోయింది.

ఆ రోజు ఇంకా కామిని భర్త సురేష్ ఆఫీసుకు వెళ్ళకుండానే, పిల్లలు స్కూల్‌కు రెడీ కాకుండానే కామిని బయటికి వెళ్ళిపోయింది. సురేష్ పిల్లల్ని రెడీచేసి స్కూల్‌కు పంపి, తొమ్మిది గంటల ప్రాంతంలో ఒక బుట్టలో అరటి పండ్లు, బిస్కెట్లు పెట్టి తాళాలతోబాటు సావిత్రి కిస్తూ,

"మీరేమీ అనుకోకపోతే పిల్లలొచ్చాక ఇవి యివ్వండి" అన్నాడు చాల మొహమాటపడుతూ.

"మరేం ఫర్వాలేదండి. తప్పకుండా ఇస్తాను," అని వాటిని అందుకుంది సావిత్రి. అతను వెళ్ళిపోయాడు ఆఫీసుకి.

సావిత్రికి వీళ్ళగొడవ అర్థంకాకుండా వుంది. ఆవిడలా విచ్చలవిడిగా తిరుగుతుంటే ఇతనెందుకువూరుకుంటున్నాడో? లేక అతడి మంచితనాన్ని ఆసరాగా తీసుకుని ఆవిడ అలా చేస్తోందా? పిల్లల్ని

చూసే యెంతో జాలి వేస్తోంది. అతడే యింట్లో పని, బైటపని చేస్తున్నాడు. ఆవిడ చదువుకున్నది. కాస్త సంస్కారం ముండొద్దూ?

ఆడది పురోగమించడం అంటే, మగవాణ్ని నిర్లక్ష్యం చేయమని అర్థమా? బయటికి వెళ్ళకూడదని యెవ్వరూ ఆంక్షలు పెట్టరు. కాని దానికి టైము, రైము వుండొద్దూ? గృహిణిగా ఆవిడకే బాధ్యతా లేదా? తల్లిగా పిల్లలకేమీ చూడవద్దా? సోషల్‌గా వుండడం అంటే ఇదేనా? భర్తను లక్ష్య పెట్టని భార్యను భర్త కూడా లక్ష్యపెట్టడు మరి. ఆ పిల్లల గతేం కావాలి? అమ్మ, నాన్న దెబ్బలాడుకుంటుంటే వాళ్ళమీద ఏం గౌరవముంటుందా పిల్లలకి? ఇలా పరిపరి విధాల సాగిపోతున్నాయి సావిత్రి ఆలోచనలు. తనకే గనక పిల్లలుంటే వాళ్ళనెంత చక్కగా తీర్చి దిద్దివుండేది. వాళ్ళకెన్ని మంచి బుద్ధులు నేర్పివుండేది. అందుకే, తను ఎవరి పిల్లలైనా దగ్గరికి తీస్తుంది. క్రమ క్రమంగా కామిని పిల్లలకు కూడా సావిత్రి చేరువయింది.

అసలే సెన్సిటివ్ నేచర్ సావిత్రిది. పిల్లలు భవిష్యత్తులో ఏమవుతారోనని భయపడి వెంటనే జయకు ఒక వుత్తరం వ్రాసింది చెల్లెలు ప్రవర్తన చూచాయగా తెలియజేస్తూ.

జయ దగ్గరనుంచి వెంటనే సమాధానం వచ్చింది.

"డియర్ సావిత్రీ,

నీ వుత్తరం అందింది. ఇక్కడ మాకు చాల చిన్నఇల్లు అద్దెకు దొరికింది. అంత వసతిగా లేదు. ఇంటి వాళ్ళకు, మాకు అసలు మాటల్లేవు. మాతో మాట్లాడితే వాళ్ళ డిగ్నిటీకి లోపం అవుతుందన్నట్టుగా వున్నారు వాళ్ళు. మా ఆయనకు, పిల్లలకు కూడా ఈ వూరు నచ్చలేదు. పిల్లలెప్పుడూ "సావిత్రి ఆంటీ"ని తల్చుకుంటూనే వున్నారు.

మీవారెలా వున్నారు? ఈపాటికి కామిని పిల్లలుకూడా నీకు చేరువై వుంటారని అనుకుంటాను. కామిని ప్రవర్తనగురించి నువ్వు క్లుప్తంగా వ్రాసిన దాంట్లోంచే నేను అక్కడ జరుగుతున్న విషయాలన్నీ వూహించగలను. మా మరిది సురేష్ దేవుడులాంటివాడు. అతడికి భూదేవంతటి ఓర్పుని ప్రసాదించిన ఆ దేవుడు కరుణామూర్తి! నిజం చెప్పాలంటే యిలాంటి మగవారు ఆడవాళ్ళయి వుంటే ఆదర్శ గృహిణులై, మహిళా లోకానికే పేరు తెచ్చి వుండేవారు.

కామిని ప్రవర్తన చిన్నప్పటినుంచి అంతే. 'తాపట్టిన కుందేటికి మూడేకాళ్ళు' అనే సిద్ధాంతం దానిది. ఏరి కోరి సురేష్‌ని పెళ్ళి చేసుకుంది. కామిని పోస్టుగ్రాడ్యుయేటు. సురేష్ వుత్త గ్రాడ్యుయేటు. అయినా మంచి ఉద్యోగం, పేరు వుందని అతడ్నే చేసుకుంది. మేమందరం పెళ్ళికి ముందు దానికెంతో నచ్చజెప్పాం- పెళ్ళయ్యాక మనస్పర్థలు వస్తాయని. కాని, దాని పట్టు దానిదే. ఇప్పుడేమైంది? అదీ దాని లేడీస్ క్లబ్బులూ తప్పితే మరో ధ్యాసే లేదు. ఆ క్లబ్బుల్లో వాళ్ళకి దీని మొగుడు గ్రాడ్యుయేట్ అని తెల్సిపోయిందిట. మరి వాళ్ళు దీన్ని "టీజ్" చేస్తారో, చెయ్యరో తెలియదుగాని, దీనికిమాత్రం ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్స్. అంతటితో వూరుకుంటే బావుండేది. ఆయన్ని నానామాటలు అంటుంది. పిల్లలంటేనేదానికి అసహ్యం. ఇది పోస్టుగ్రాడ్యుయేట్ అని పేరుకేగాని, సురేష్‌కున్న సంస్కారంలో వెయ్యోవంతుకూడా దీనికి లేదు. రాదు. ఇక వాళ్ళ జీవితమంతే. పిల్లలనుగురించి నువ్వు బాధపడినంత కూడా బాధపడదు. వాళ్ళు కొంచెం పెద్దవాళ్ళయ్యాక, హాస్టల్‌లో చేర్పిస్తానని అన్నాడు మా మరిది.

ఆడదానికి మొగవాడితో సమాన హక్కులుండాలి. నిజమే? కాని, మగవాడి మీద సర్వహక్కులు రావాలనుకోవడం వెర్రితనం. 'ఆడదాన్ని బానిసగా చూశాడు మగవాడు' అని ఆడజాతిని వుద్ధరించడానికి సంఘాలు, విప్లవాలు లేవదీస్తున్నారే కాని, మగవాడ్ని ఆడిస్తున్న ఆడవాళ్ళకు గుణపాఠాలు నేర్పేదెవరు? 'సమాన హక్కులు' అని గౌరవించి, తగిన స్థానమిస్తుంటే, ఆ స్థానాన్ని అందుకొనక, ఇంకా పైకెళ్ళాలని చూస్తున్నారు మా చెల్లెలు లాంటి ఆడవాళ్ళు.

ఇంతకు, నేను కామినివాళ్ళను నీకు టెనెంట్స్‌గా రెకమండ్ చేసినందుకు నువ్వు బాధపడచ్చేమోగాని, నిజానికి నువ్వైనా దాని పిల్లల్ని దగ్గరికి తీస్తావని ఇలా చేశాను. సావిత్రీ! దేవుడెంత కఠినుడో చూశావా? ప్రాణప్రదంగా పిల్లల్ని చూసుకునే నీకు పిల్లలు లేరు. పిల్లల్ని అసహ్యించుకునే కామినికి పిల్లల్నిచ్చాడు. అది మా మరిది మంచితనాన్ని ఆసరాగా తీసుకుని ఆడిస్తున్నట్టే, నీ మంచితనాన్ని కూడా ఆసరాగా తీసుకుని, నిన్ను బాధించడం లేదు కదా? మొహమాటపడకుండా ఏ విషయం నాకు తప్పకుండా వ్రాయి. కామిని పిల్లల్ని నువ్వే జాగ్రతగా చూసుకోవాలి. అది నీకు చెప్పక్కర్లేదనుకుంటాను. ఇక వుంటాను. నీ సమాధానం కోసం ఎదురు చూసే

నీ

జయ.

జయ ఉత్తరం చదివేసరికి సావిత్రికి అంతా అర్థమయింది. "ఆడదాని పురోగమనానికి నిజంగానే కొంతమందికి అర్థం తెలియదు. గౌరవమనేది యిచ్చిపుచ్చుకోవాలి. మగవాడు ఆడదాన్ని గౌరవించి సమాన స్థానం యిస్తూ అన్నిట్లో ఆమెకు సాయపడుతూ వుంటే అది అతడి బలహీనతగాను, చేతకానితనంగాను జమకట్టి అతడి మీద ఆధిక్యతను సంపాదించి నల్గురిలో తన మొగుడికన్న తనే ఎక్కువ అని నిరూపించుకునే ఆడదానికి ఎప్పటికీ గౌరవముండదు" అని గట్టిగా నిట్టూర్చింది సావిత్రి.

★

